www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 10 జనవరి 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు నూరుశాతం పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం సచివాలయం ఉద్యోగులకు, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఒ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో కొత్త ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డ్స్ ను నూరు శాతం పంపిణీ చేయాలన్నారు. సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో పాల్గొనేందుకు సచివాలయం కు 5 గురు వ్యక్తులను ఎంపిక చేసి వారి వివరాలు ఆన్లైన్ లో నమోదు చెయ్యాలని, ఈ నెల 10 సాయంత్రం లోపు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని, ఆరోగ్య సురక్ష -2 హెల్త్ క్యాంప్ లకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనే చూడాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో భాగంగా ఉద్యాన వన మొక్కల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎపిఒ శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్మా'పై నిరసన గళం

- అంగన్‌వాడీల ఉద్యమానికి అండగా ఉంటాం
- 'ఎస్మా'ను తక్షణం వెనక్కి తీసుకోవాలి
- రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల డిమాండ్



అమలాపురం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వామపక్షాలు, ఇతర పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

గత 29 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్‌వాడీల సమ్మెపై 'ఎస్మా'ను ప్రయోగించడానికి వ్యతిరేకిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, సిఐటియు ఎఐటియుసి, టిఎన్‌టియుసి, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక మహిళా సంఘాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముట్టడి, ధర్నా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అంగన్‌వాడీలు కొనసాగిస్తున్న సమ్మెకు అండగా ఉంటామని నాయకులు తెలిపారు. సమ్మెలో భాగంగా పలు విధాలుగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు.

అమలాపురం ఎస్మాను అంగన్‌వాడీలపై ప్రయోగించడానికి వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ ముందు వామపక్షాలు, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులు, సిఐటియు, ఎఐటియుసి, టిఎన్‌టియుసి రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక మహిళా సంఘాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముట్టడి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ కారం వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు, జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ నాయకులు డిఎంఆర్.శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అయితా బత్తుల సుభాషిణి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కృష్ణవేణి, సిఐటియు నాయకులు జి.దుర్గాప్రసాద్ తదితరులు నాయకత్వం వహించి మాట్లాడారు. తక్షణం అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగాన్ని వెనక తీసుకోవాలని, జిఒ నెంబర్ 2ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 29 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోని దుర్మార్గమైన జగన్ ప్రభుత్వం రాబోయే కాలంలో బంగాళాఖాతంలో కలిసిపోతుందన్నారు. ఆ రకంగా రాబోయే ఎన్నికల్లో మన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఒక పక్క అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్లు, ఎస్ఎస్ఎలు, భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా లాయర్లు సమ్మె చేస్తున్నా పట్టించుకోని దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఆటంకాలు, నిర్బంధాలు ప్రయోగించిన సమ్మెను కొనసాగిస్తామన్నారు. అఖిలపక్ష నాయకులు ఒక దశలో కలెక్టరేట్లో దూసుకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. గేట్లు తోసుకుంటూ నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు స్టాలిన్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఇసుక పట్ల మంగాదేవి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.వస్తేరు రాణి, మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు ఏడిద శ్రీను కుడుపూడి శ్రీనివాస్, పిసిసి ప్రధాన కార్యదర్శి అయితా బత్తుల సుభాషిణి, పిసిసి ప్రధానకార్యదర్శి మామిడిపల్లి శివన్నారాయణ, జిల్లాపిసి సెల్ ఛైర్మన్ కుడిపూడి శ్రీనివాస్ జనసేన వీరమహిళ డాక్టర్ మానస, పిఎస్‌టియుసి నాయకుల వలవల శివరావు తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా జనవరి 8న ప్రారంభమైన 24 గంటల నిరాహార దీక్షను అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ అమ్మాజి అమలాపురం ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కె.బేబీ గంగా రత్నం నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. జనవరి 9న ప్రారంభమైన 24గంటల నిరాహార దీక్షలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కారం వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ ప్రారంభించారు.కారం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమ్మె మీద ఎస్మా చట్టం ఎలా ప్రయోగించడం దుర్మార్గమన్నారు.దళిత నాయకులు పెనుమాల చిట్టిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు కానప్పుడు ఎస్మా ఎలా ఉపయోగిస్తారని ప్రశ్నించారు. నిరాహార దీక్షలో ముమ్మిడివరం ప్రాజెక్టు నుంచి 21 మంది నిరాహార దీక్షలు కూర్చున్నారు. **మండపేట** న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం వారు పొర్లు దండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండపేటలోని అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీలు వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుండా ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అంగన్‌వాడీలందరూ తెలెదని లేదన్నారు. వెంటనే వేతనాలు పెంచుకున్నట్లు మరో జిఒ ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడిలు నాయకులు అంగన్‌వాడీ నాయకులు బేబీ, రాణి, జానకి, సూర్యకుమారి, కుమారి, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంగన్‌వాడీ వర్కర్ల సమ్మెలో భాగంగా రామచంద్రపురంలో 29వ రోజు అనుకరిస్తూ అంకెలలో కూర్చుని నిరసన తెలిపారు. మధ్యాహ్నం భోజన కార్యక్రమాలని మెయిన్ రోడ్డుపై భైఠాయించి నిరసన తెలిపారు. మెయిన్ రోడ్డుపై అంగన్‌వాడీ వర్కర్లు బయట వేయించడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఎం.దుర్గ, నూకల బలరాముల మాట్లాడుతూ 29 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. రామచంద్రపురం, కె.గంగవరం మండలం నుండి సుమారు 400 మంది అంగన్‌వాడీ వర్కర్లు ఆయాలు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని జీతాలు పెంచాలని అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మామిడికుదురు** అంగన్ వాడీలు తహశీల్దార్ కార్యాలయం నుంచి పాశర్లపూడి వైనతేయగోదావరి వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వం ప్రయోగించనున్న ఎస్మా జిఒ ప్రతులను గోదావరి లో నిమజ్జనం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తుతుందన్నారు. **కొత్తపేట** డిమాండ్ల సాధన కోసం కొత్తపేట అంగన్‌వాడీలు పొర్లి దండాలతో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు పి.వెంకటలక్ష్మి, కె.సూర్య కళ తదితరులు మాట్లాడారు. నాలుగు అంగన్‌వాడీలు పాల్గొన్నారు



మండపేటలో అంబేద్కర్ విగ్రహానికి అంగన్‌వాడీల వినతి



రామచంద్రపురంలో 29వ రోజు అంకెలలో కూర్చొని అంగన్‌వాడీల నిరసన



మామిడికుదురు ఎస్మా జిఒ ప్రతులు గోదావరిలో నిమజ్జనం చేస్తున్న అంగన్‌వాడీలు

104, 108 ఉద్యోగుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 104, 108 ఉద్యోగులు కార్యాచరణలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతే గతంలో సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు ఆప్కాస్ లో పెట్టి ఉద్యోగ భద్రత కల్పిస్తారు అని చెప్పినా ఇపుడు వరకు అమలు జరగలేదన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా సమ్మె నోటీసు అధికారులుకు అందజేశామన్నారు. జాయింట్ కలెక్టర్ కూడా మా సమస్యలను తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పి రెప్రజెంటేటి లెటర్స్ తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ రేట్ ఎదురుగా చేస్తున్న సమ్మెకు కూడా 104 ఉద్యోగులు, నాయకులు కలిసి మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ నాయకులు తమకు సహాయ సహకారాలు అందిస్తామన్నారని 10,108 ఉద్యోగులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా 104 108 అధ్యక్షులు, కార్యదర్శులు రాష్ట్ర నాయకులు, సహ ఉద్యోగులు పాల్గొన్నారు.



అమలాపురం కలెక్టరేట్ వద్ద 104108 ఉద్యోగులు



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనురాధ, ప్రముఖులు

కుట్టు మిషన్లు అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

ది యంగ్ హెల్పింగ్ హ్యాండ్స్, ఒఎన్‌జిసి అల్లవరంలోని మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ క్యార్యక్రమం మంగళవారం జరిగింది. ముగింపు సమావేశంలో ఇడి అమిత్ నారాయణ్‌తో కలిసి శిక్షణ పూర్తి చేసుకున్న గోడిలంక, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను అమలాపురం ఎంపీ చింతా అనురాధ అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఒఎన్ జి సి అధికారులు, శిక్షణ కార్యక్రమం నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం సిఐగా దొరరాజు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం సిఐగా పి.దొర రాజు నియమితులయ్యారు. ఇప్పటి వరకు రామచంద్రపురం సిఐగా పనిచేసిన ఎం.దుర్గారావు ఏలూరుకు విఆర్‌పై వెళ్లారు. గతంలో కె.గంగవరం ఎస్ఐగా పనిచేసిన దొరరాజు, తర్వాత మండపేట లోనూ, ఇటీవల కాకినాడ సిసిఎస్ సిఐగా బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి రామ చంద్రపురం సిఐగా ఆయన బదిలీ అయ్యారు. మరో రెండు మూడు రోజుల్లో విధుల్లో చేరతానని ప్రజాశక్తి దినపత్రికకు తెలిపారు.



దొర రాజు,సిఐ

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముంబై రంగోత్సవ్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్వహించిన ఆర్ట్ కాంపిటీషన్ లో మండలంలోని మర్ల పాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన పి.లక్ష్మీ శ్రావణి ఆర్ట్ మెరిట్ అవార్డ్, 2 గోల్డ్ మెడల్స్ గెలుచుకుంది. అలాగే డి.సాత్విక్, పి. మనోజ్, కె.యువన్, కె.ఎస్తేరు, ఎం.పూర్ణిమ, ఎం.సంజనలు గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. బ్రాంజ్ మెడల్స్ పి.యామిని, పి.మనోజ్‌లు గెలుచుకున్నారు. విజేతలకు గ్రామ సర్పంచ్ వి.నాగబ్రహ్మేశ్వరరావు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఎంఇఒ బి.రమణ శ్రీ, ఎంఇఒ 2 ఉదయ భాస్కర్ లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టిఎల్ ఎస్.సుష్మాంజలి విజేతలను అభినందించారు.

హామీలు నెరవేర్చే వరకూ సమ్మె కొనసాగింపు

21వ రోజుకు ఎస్ఎస్ఎల సమ్మె

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు సమ్మె కొనసాగుతుందని ఎస్ఎస్ఎ జిల్లా జెఎసి హెచ్చరించింది. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర పిలుపులో భాగంగా 21వ రోజైన మంగళవారం అధిక సంఖ్యలో ఎస్ఎస్ఎలు సమ్మె లో పాల్గొని నిరసన తెలియజేశారు.వీరికి పలువురు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సమ్మె నుద్దేశించి మాట్లాడుతూ ఎస్ఎస్ఎ లో వివిధ విభాగాలలో పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సిహెచ్.వెంకన్న బాబు, డి.శ్రీనివాసరావు, ఎన్.వెంకట రమణ, ఎ.గౌతమ్ ప్రసాద్, ఎం. అనూష, ఎంఐఎస్ కో ఆర్డనేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిఆర్ఎంటిలు, ఐఇఆర్‌లు అకౌంటెంట్స్ మెసెంజర్స్ యుటిఎఫ్ ఎస్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఎలు

'ఆడుదాం ఆంధ్రా' పేర విద్యార్థుల భవితతో ఆటలు

ప్రజాశక్తి-రాజోలు

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పేరిట విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని రాజోలు జనసేన పార్టీ నాయకులు డాక్టర్ రాపాక రమేష్ బాబు కోరారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వారిని బలవంతంగా పాల్గొనాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి తొలుత రూ.40 కోట్లు అన్నారని, ఆ తర్వాత రూ.90 కోట్లని చెప్పి ఇప్పుడు రూ.130 కోట్లు బడ్జెట్ పెంచారని తెలిపారు. ఎన్నికల తర్వాత ఎలాగా వచ్చేది లేదని, ఇప్పుడు అందిన కాడికి దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని, వారిని ఉత్తేజపరచడానికి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించి ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు పబ్లిసిటీ స్టంట్ మాదిరిగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి ఒకవైపు మైదానాలు కూడా లేవన్నారు. ఆటలకు బలవంతంగా ప్రజలను తరలించి ఆటలు ఆడిస్తున్నారని, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బందితో ఆటలు ఆడుతున్నారని ఆయన అన్నారు.



డాక్టర్ రాపాక రమేష్ బాబు

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు అధికారి వి.మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

గత రెండు వారాల నుంచి వచ్చిన ఎన్నికల దరఖాస్తులు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లు ద్వారా ఓటు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎన్నికల తదితర అంశాలపై చర్చించారు.



నూతన పింఛన్ల పంపిణీ



అంబాజీపేట మండలం గంగలకుర్రులో పింఛన్లు అందజేస్తున్న జెడ్‌పిటిసి వరలక్ష్మి



కాట్రేనికోనలో పింఛను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-యంత్రాంగం

నూతనంగా మంజూరైన పింఛన్లను ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు.

అంబాజీపేట గంగలకుర్రు సచివాలయంలో నూతనంగా మంజూరైన కొత్త పెన్షన్లను సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పంచాయతీ ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**కాట్రేనికోన** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి పాలెపు లక్ష్మి, ధర్మారావు పేర్కొన్నారు. మండలానికి నూతనంగా మంజూరైన 148 పింఛన్లు పంపిణీ కార్యక్రమం ను మంగళవారం కాట్రేనికోన పంచాయతీ కార్యాలయం నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పింఛన్లు పంపిణీ చేశారు వైసిపి మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వం నూతనంగా పింఛన్లను మంజూరు చేసిందన్నారు. ఎంపిడిఒ వెంకటాచలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇసుక పట్ల శ్రీనుబాబు, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, సర్పంచులు నాతి అలివేణి, సత్యనారాయణ, మల్లాడి వీర బాబ్జి, మల్లాడి ఏడుకొండలు, దొమ్మేటి పల్లవి వెంకట్రావు, గుత్తుల సత్యనారాయణ, చల గల వెంకటలక్ష్మి అప్పారావు, ఓలేటి వెంకటలక్ష్మి, నాగేశ్వరరావు, సంసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఫోటో ఉంది వాడగలరు. **రామచంద్రపురం** మండలంలోని వెల్ల గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఒపిపి అంబటి భవాని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రసంగిస్తూ అర్హులైన వారికి పింఛన్లు అందజేయటం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో వెల్ల సర్పంచ్, వీరబోయిన సూరిబాబు, పంతగడ ప్రసాద్, గుబ్బల ఏసురాజు, తోట భద్రరావు, ఎంపిడిఒ కీర్తి స్పందన, ఇఒపిఆర్‌డి సలట్ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ద్రాక్షారామలోనూ నూతనంగా మంజూరైన పింఛన్లను వైసిపి ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ తో కలిసి ఎంపిపి పంపిణీ చేశారు. **ఉప్పలగుప్తం**.గొల్లవిల్లి జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి అధ్యక్షతన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలో కొత్తగా పెరిగిన పింఛను రూ. 3 వేల ను 8177 పెన్షన్ దారులకు రూ.2 కోట్ల 40 లక్షల 40 వేల పెన్షన్ ను మంత్రి పినిపే విశ్వరూప్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు,సర్పంచ్ లు జొన్నాడ శ్రీదుర్గ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం మండలం వెల్లలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపిపి భవాని

ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లా పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వేషధారణలో ఆకట్టుకున్నారు.

మండపేట స్థానిక సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ పర్యవేక్షణలో జరిగిన సంక్రాంతి సంబరాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి చింతా వెంకట సోమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులంతా మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి అవగాహవ పెంచుకోవాలన్నారు. ప్రతి పండుగ ను ఈ స్కూల్లో ఉపాధ్యాయులు ఎంతో అట్టహాసంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శేషారత్నం, రిటైర్డ్ రైల్వే సూపరింటెండెంట్ నాగభూషణం, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు చిట్టూరి సూర్య ప్రకాశరావు, స్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.**ముమ్మిడివరం** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పెద్ద వంతెన ప్రాంతంలోని సంక్రాంతి వేడుకలు యాపిల్ స్కూల్లో జరిగాయి. బోగి మంటలు, డుడు బసవన్న, కోలాటాలు, సంక్రాంతి ముగ్గులు ఎడ్ల బళ్లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గోదాశి పుండరిష్, విద్యార్థులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు. **రామచంద్రపురం** పట్టణంలోని పలు హైస్కూలలోనూ పాఠశాలల్లో, నిర్వహించారు. మోడరన్ ఎబిసి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మునిసిపల్ ఛైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా ప్రగతి పబ్లిక్ స్కూల్లో తదితర చోట్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు.



ముమ్మిడివరంలోని యాపిల్ స్కూల్లో..



మండపేటలో ప్రాథమికి పాఠశాల్లో సంక్రాంతి సంబరాలు



రామచంద్రపురంలో ప్రయివేటు పాఠశాల్లో..

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

ప్రజాశక్తి-కొత్తపేట

సంక్రాంతి పండగ ప్రశాంతకరమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రభల ఉత్సవ కమిటీ సహకరించాలని కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ సూచించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో పీస్ కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ సంక్రాంతి నేపథ్యంలో అశ్లీల నత్యాలు, కోడిపందేలు, గుండాటలు,పేకాట వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ప్రభలకు ఎటువంటి రాజకీయ, సినీరంగ సంబంధిత వ్యక్తుల ఫోటోలతో ఫ్లెక్సీలు, బ్యానర్లు కడితే ఆ కమిటీ వారిపై కేసులు నమోదు చేస్తామని,డీఎస్పీ హెచ్చరించారు. వివాదాలకు తావులేకుండా కమిటీ వారు చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాణసంచా కాల్చే ప్రదేశాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రభల ఉత్సవ కమిటీ ముందుగా చర్యలు తీసుకుని తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే కొత్తపేట అనే గుర్తుండిపోయే విధంగా ఒదరూ కలిసి కట్టుగా నిర్వహించుకునే విధంగా అధికారులు సహకరించాలని కోరారు. సమావేశంలో కొత్తపేట ఆర్‌డిఒ ఎమ్.ముక్కంటి, ఎంపిపి మార్గాన గంగాధర్,రావులపాలెం సిఐ రజిని కుమార్,కొత్తపేట ఎస్ఐ జ్వాలా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కార్మికుల డిమాండ్



ముమ్మిడివరంలో చెవిలో కాలీఫ్లవర్లతో మున్సిపల్ కార్మికుల నిరసన



మండపేటలో సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-యంత్రాగం

సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారానికి 15వ రోజుకుచేరింది.

మండపేట స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు జీతాలు ప్రభుత్వం పెంచాలన్నారు. కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని, సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్ ఇఎస్ఐ, పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. గత 15 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బంగారు కొండ, కొమరపు నరేంద్ర కుమార్, లోవరాజు, సవరపు సరోజినీ, బంగారు అన్నవరం, మల్లవరపు సువార్త, మడికి హేమలత, సిహెచ్.వెంకటలక్ష్మి, భాను, సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** సమాన పనికి సమాన వేతనం అమలుతో పాటు మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు డిమాండ్ చేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మె శిబిరాన్ని దాట్ల సుబ్బరాజు బందం సందర్శించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, అశోక్, పి.జగప్ప రాజు, జి.దొరబాబు మరియు సిఐటియు నాయకుడు దుర్గా ప్రసాద్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ఎస్.అరుణ్ కుమార్, నక్కా అరుణ్, ఎం.శ్రీనివాసరావు, కాశి జార్జి, జి.రమేష్, ఎస్.శరత్ తదితరులతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 42 మంది సిబ్బందికి న్యాయం జరగాలంటే తప్పనిసరిగా అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పలు రాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. 44 నెలల జీతాలు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళన మంగళవారానికి 7వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు.

వికసిత్ భారత్ పై ఉపన్యాస పోటీలు

ప్రజాశక్తి - యానాం

నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో వికసిత్ భారత్ -2047 పై ఉపన్యాస పోటీలు మంగళవారం నిర్వహించినట్లు జిల్లా యువజన అధికారి తిరిగి గోపి తెలిపారు. సందర్భంగా యువతకు ఉపన్యాస పోటీలు నిర్వహించామన్నారు. 40 మంది ఈ పోటీలో పాల్గొనగా గొల్లపల్లి కుమార్ రాజా, మాగాపు దీపిక, నివేత అంగు స్వామి లు విజేతలుగా నిలిచారన్నారు.

నేరాలు ఘోరాలు

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో బంధపురం గ్రామానికి చెందిన బల్ల రామకృష్ణ (45) పోలవరం కుడికాలువలో పడి మతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అదేవిధంగా యర్నగూడెం నుండి త్యాజంపూడి కొబ్బరి ఆకుల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌పై నుండి కలవలపల్లి గ్రామానికి చెందిన కోడి సందీప్ (19) ట్రాక్టర్‌పై నుండి కిందపడటంతో మతి చెందాడు. ట్రైనీ డిఎస్‌పి, దేవరపల్లి ఇన్‌ఛార్జి ఎస్‌హెచ్‌ఒ భానోదయ కేసు నమోదు చేశారు. ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సారా కేసులో మహిళ అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో 20 లీటర్ల నాటు సారా కలిగి ఉన్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఇబి సిఐ డి.సుధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో కందిబోయిన ధనలక్ష్మి 20 లీటర్ల నాటు సారాతో అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించామన్నారు.

సారా బట్టీపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెదుళ్లకుంటలో సారా బట్టీలపై దాడులు నిర్వహించామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. ఉంద్రాజవరపు చిన్న లక్ష్మయ్య వద్ద 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. 30 లీటర్ల సారాను సీజ్ చేశానని తెలిపారు. అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండు విధించారన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మేన్ మృతి

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యుత్ షాక్‌తో ప్రయివేటు లైన్‌మన్ మంగళవారం మృతిచెందాడు. వివరాలు ఇవి..పాశర్లపూడి బాడవ లో 216జాతీయ రహదారి ఆధునికీకరణలో భాగంగా మంగళవారం అదే గ్రామానికి చెందిన ప్రయివేటు లైన్‌మన్ వేగి వెంకటేశ్వరరావు వైర్లు మరమ్మతులు చేసున్నాడు. అయితే చెంతనే ఉన్న హైటెన్షన్ వైర్ల తగిలి షాక్‌కు గురై కింద పడి మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఈ సంఘ టన చోటు చేసుకుందని స్థానికులు వాపోతున్నారు. నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

హత్యాయత్నం కేసులో రిమాండ్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

విధి నిర్వహణలో బందోబస్తు వెళ్లిన పోలీసు సిబ్బందిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులకు కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టు రిమాండ్ విధించింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లొల్ల గ్రామం పంచాయతీ చెందిన వెంకయ్యమ్మ పేటలో పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు నిర్మించేందుకు పనులు చేస్తున్న విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి పనులు నిలుపుదల చేయాలని సంబంధిత వ్యక్తులకు నోటీసు ఇచ్చారు.కానీ అవేమీ పట్టించుకోకుండా యథావిధిగా పనులు చేయడంతో పంచాయితీ కార్యదర్శి మరియు సిబ్బంది, పోలీసు సిబ్బందితో వెళ్లారు. పంచాయతీ కార్యదర్శి సాయిరాం రెడ్డి షెడ్డు తొలగిస్తామని చెప్పగా కల్లూరి మణికంఠ బావమరిది పెన్నింటి సాయి కష్ణ అధికారులపై దాడి చేసి పోలీస్ సిబ్బందిపై హత్యా ప్రయత్నానికి పాల్పడ్డారు. దీనిపై కానిస్టేబుల్ కెవివి.సత్యనారాయణ ఫిర్యాదు కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి నిందితులను కొత్తపేట జెఎఫ్‌సిఎం కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి ఎం.భాస్కరరావు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ బివై. కిరణ్ కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని కొత్తూరు-వెదురుమూడు రోడ్లో స్కూటీని, లారీ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ ఎల్.శ్రీను నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం ఉబలంకకు చెందిన ఈతకోట శ్రీనివాసరావు(45) తన యొక్క ఎలక్ట్రికల్ స్కూటీ పై వెదురుమూడు నుంచి కొత్తూరు సెంటర్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో పెదపల్ల గ్రామపరిదిలోని కోళ్ళ ఫారం దాటుసరికి వెనుక నుంచి లారీ అతి వేగంగా వచ్చి ముందు వెళ్ళుచున్న శ్రీనివాసరావు మోటార్ సైకిల్ ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మతి చెందారు. దీనిపై ఆలమూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు గ్రామంలో జాతీయ రహదారిపై మోటార్ సైకిల్‌ను కారు ఢీకొట్టడంతో ముగ్గురు గాయాలపాలయ్యారు. సమాచారం తెలుసుకున్న హైవే పెట్రోల్ పోలీస్ సతీష్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను జగ్గంపేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఉప్పలపాడుకు చెందిన నూకతట్టు బుల్లయ్య, ఎనకోటి నాగలక్ష్మి, నూకలపాటి దుర్గ మోటార్ సైకిల్‌పై రోడ్డు దాటే సమయంలో, రాజమహేంద్రవరం వైపు నుంచి జగ్గంపేట వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న ముగ్గురు గాయాలపాలయ్యారు. ప్రమాదానికి కారణమైన కారులోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు.

20 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కట్టమూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అలాగే వివిధ సారా కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న 4గురు ముద్దాయిలను అరెస్టు చేసి పెద్దాపురం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఇబి ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎసిబి వలలో రావులపాలెం ఎస్ఐ, రైటర్

ప్రజాశక్తి-రావులపాలెం

ఎసిబి వలలో రావులపాలెం ఎస్ఐ, రైటర్ చిక్కుకునానరు. లంచం తీసుకంటుండగా ఎసిబి అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రావులపాలెం పోలీస్‌స్టేషన్‌పై రాజమహేంద్రవరం రేంజ్ ఎసిబి అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్ఐ వెంకటరమణ, రైటర్ సత్యప్రసాదులను పట్టుకున్నారు. డిజిపి కెవి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి 14400 కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ దాడులు జరిగాయి. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన సత్తి విజయరామకృష్ణారెడ్డి జియో ఫైబర్ డిస్ట్రిబ్యూటర్‌కు చెందిన ఫైబర్ నెట్ కేబుల్ వల్ల బ్యాంక్ ఉద్యోగి చనిపోయాడు. దీంతో ఎఫ్ఐఆర్‌లో తక్కువ శిక్షలు పడే సెక్షన్ 304-ఎ వేసి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకుగాను రూ.1 లక్ష లంచంగా డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు.దీనిపై కేసు నమోదు చేసుకున్న ఎసిబి అధికారులు దాడులు చేశారు. రావులపాలెం ఎస్ఐ ఆదేశాల మేరకు రైటర్ సత్య ప్రసాద్ రూ.25వేలు బాధితుని వద్ద నుంచి లంచంగా తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.



ఎసిబి చిక్కిన ఎస్ఐ , రైటర్

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి మండపేట

ఏడిద గ్రామంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి గంటి హరీష్ మాధుర్ పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికలకు ముందు అమరావతే రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులంటూ రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా మార్చారన్నారు. రైతులను నిర్లక్ష్యం చేయడంతో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడోస్థానంలో వుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జాబ్ కేలండర్ లేకుండా నిరుద్యోగులను నిరాశపర్చారన్నారు. టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

దేవరపల్లి సిఐగా రామకృష్ణ

దేవరపల్లి : దేవరపల్లి సిఐగా కె.రామకృష్ణ నియమితులయ్యారు. మంగళవారం దేవరపల్లి సిఐ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. గతంలో ఆయన రాజమహేంద్రవరంలో ట్రాఫిక్ సిఐగా పని చేశారు. గతంలో సిఐడిలో పని చేశారు. దేవరపల్లి, పాలకొల్లు, కొవ్వూరు, కొవ్వూరు రూరల్, పోడూరు, చింతలపూడిలో ఎస్ఐగా విధులు నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

వైసిపి పాలనలో బిసిలు కుదేలు

ప్రజాశక్తి-ఆలమూరు

జనాభాలో అధికంగా ఉన్న వున్న బిసిల బతుకులు వైసిపి పాలనలో బిసిలు కుదేలయ్యారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. ొత్తూర్ సెంటర్ యస్జేఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో చేతి వత్తుల వారు అధికంగా నష్టపోయారని వాపోయారు. ఎన్నికలు దగ్గర పడటంతో స్థానిక ఎంఎల్ఎ బిసిలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ పిల్లి అప్పారావు వర్ధంతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మాజీ ఎంఎల్ఎ పిల్లి అప్పారావు వర్ధంతిని ద్రాక్షారామ, పామర్రు, వెంకటాయపాలెంలో మంగళవారం నిర్వహించారు.శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎపిఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్ పాల్గొన్న ప్రసంగించారు కార్యక్రమంలో రామచంద్రపురం మండలం శెట్టిబలజ సంఘం అధ్యక్షుడు దొంగల శ్రీధర్, ఉండూరు సొసైటీ ఛైర్ పర్సన్ దంగేటి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఒపిఎస్ కోరుతూ రైల్వే ఉద్యోగుల రిలే దీక్ష

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలోని సంఘ్ నాయకులు స్థానిక స్టేషన్ ఆవరణలో రిలే దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా స్టేషన్ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ. 2004 జనవరి 1 నుంచి కొత్త పెన్షన్ విధానం అమలులోకి రాగా అప్పటి నుంచి తాము దశల వారీ ఆందోళనలు చేపడుతున్నట్టు చెప్పారు. దానిలో భాగంగానే ప్రస్తుతం నాలుగు రోజుల నిరసన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. యూనియన్ నాయకులు టి.ఈశ్వరరావు, రామకృష్ణ, త్రినాథరావు, ప్రసాద్ రెడ్డి దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీనివాస్, రైల్వే ఎస్సి, ఎస్టి సంఘం నాయకులు నాయక్, దొరబాబు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఎస్వి డిగ్రీ కళాశాల విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

మానవతా స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఇటీవల నిర్వహించిన వివిధ పోటీల్లో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ కె. నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలను పిన్సిపల్ కె. మనోహర్, కరాటం ప్రవీణ్, రిటైర్డ్ హైకోర్టు జడ్జి తదితరులు అభినందించారు.

73 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండపేటకు చెందిన గైనకాలజిస్ట్ డా.కె.కన్యాకుమారి అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కపిలేశ్వరపురం మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డాక్టర్ జివి.గీతాంజలి ఆధ్వర్యంలో డాక్టర కన్యాకుమారి 73 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో హైరిస్క్ గర్భిణులను 12 మందిని గుర్తించి ప్రత్యేక వైద్య సేవల, లేబరేటరీ పరీక్షలు జరిపి వారికి మందులను అందజేశారు. అనంతరం గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణులకు ఎంపిహెచ్ఇఒ జిత్తుగ మల్లికార్జునుడు, అంగరకు చెందిన రాగం రామచందర్రావు, బిసి సెల్ ఉపాధ్యక్షుడు పసలపూడి శ్రీనివాస్,లు ఏర్పాటు చేసిన పలు రకాల పండ్లు, బ్రెడ్స్ , బిస్కెట అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు భూ సేకరణ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ కింద అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులకు కావాల్సిన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులకు జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ సూచించారు. మంగళవారం అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ రెండోవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఆన్లైన్ వెరిఫికేషన్ ద్వారా కమిషనర్ సమాచార పౌర సంబంధాలు విజయవాడ నుండి ఇప్పటి వరకు 225 ఇళ్ల స్థలాల వచ్చాయన్నారు. ఈ ఆన్లైన్ దరఖాస్తులను జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారులకు పంపినట్లు జెసి తెలిపారు. వీటిలో అమలాపురం డివిజన్ సంబంధించి 128 దరఖాస్తులు, కొత్తపేట రెవెన్యూ డివిజన్ సంబంధించిన 49, రామచంద్రపురం డివిజన్ సంబంధించి 48 దరఖాస్తులు మొత్తం 225 దరఖాస్తులుగా ఉన్నాయన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ 535 జారీ చేసిందని నిబంధనలకు అనుగుణంగా జర్నలిస్టులు కోరిన ప్రాంతాల్లో స్థల సేకరణ కోసం అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ డివిజనల్ అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. స్థల సేకరణ విషయంలో జర్నలిస్టులు కోరిన విధముగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం ఆర్‌డిఒలు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎం.ముక్కంటి, ఎస్.సుధాసాగర్లు, సిహెచ్‌వివి.సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున చైర్‌పర్సన్ రాణి

డ్రెయినేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక 27వ వార్డులోని పురపాలక సంఘం సాధారణ నిధులు రూ. 8.5లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ బల్లలు(కవర్ శ్లాబ్) పనులను మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి మంగళవారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అనంతరం 28వ వార్డులో గడప..గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ 8.3లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలం దుర్గ, మొండి భవాని మురళి, కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షులు జిన్నూరి సాయిబాబా, వైసిపి నాయకులు ఈలి తాతాజీ, సితిని సూరిబాబు, కాంట్రాక్టర్ ఎం.డి.ఫరూఖ్, సచివాలయ సెక్రటరీ కష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిత్వంపై దరఖాస్తు అందజేత

ప్రజాశక్తి -అంబాజీపేట

పి.గన్నవరం నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థిత్వం బలపం చాలంటూ మంగళవారం ఉమ్మడి జిల్లా ఎస్సి సెల్ మాజీ నాయకులు పెదపూడి శ్రీనివాసరావు మంగళగిరిలో రాష్ట అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు కు దరఖాస్తు అందజేశారు. అనంతరం శ్రీని వాసరావు మాట్లాడుతూ తన అభ్యర్థి త్వంపై సానుకూలంగా స్పందించా రన్నారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కలసిన వారిలో ఉన్నారు.



అచ్చెంనాయుడిని కలిసిన శ్రీనివాసరావు

'ప్రజాశక్తి' క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజల కోసం పనిచేసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని నిరంతరం సమస్యలపై వార్తలు ప్రతిబింబిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారిధిగా నిలుస్తూ తనదైన శైలీ ప్రతిబింబిస్తుందని వైఎస్ఆర్‌సిపి పార్టీ రామచంద్రపురం ఇంచార్జ్ ఎంపీ బోస్ తనయుడు పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 2024 క్యాలెండర్ ను వైసిపి రామచంద్రపురం ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే పత్రిక 'ప్రజాశక్తి' అని, నిరంతరం సమస్యలపై వార్తలు ప్రతిబింబిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య వారిధిగా నిలుస్తూ తనదైన శైలీ ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో 'ప్రజాశక్తి' విలేఖరి సిహెచ్.దేవానందం, డివిజన్ ఆర్గనైజర్ కొత్తపల్లి ప్రకాష్, కుందూరు సర్పంచ్ పంపన సత్యానందం, మాజీ జెడ్‌పిటిసి సభ్యురాలు ఇంత సంతోషం, మండల బిసి సంఘం నాయకులు జుత్తుగ శ్యాం ప్రసాద్,వర ప్రసాద్,మురళి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న పిల్లి సూర్యప్రకాష్

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే తమ ప్రభుత్వం పాలన అందిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ అన్నారు. గొల్లవిల్లిలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం వాడపర్రులో నిర్మించనున్న వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి మంత్రి విశ్వరూప్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెద్దం సంపదరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్